# ఒక్క వాన చాలు

మొలకలపల్లి కోటేశ్వరరావు

నాలుగెదు రోజుల్నించీ వానజల్లులు పడుతున్నాయి.

ఎండి, బీటలు వారి దాహం కోసం ఎదురుచూస్తున్న భూమాతని చల్లని మేఘాలు ఆత్మీయంగా వానరూపంలో వచ్చి పలకరించడంతో ఆనందంగా పులకరించిపోయింది.

సన్నటి వానజల్లులోనే తడుస్తూ చేను దగ్గర్నించి ఇంటికి వచ్చాడు వెంకయ్య.

'చేనుకాడికి పోయేవాడివి గొడుగు తీసుకుని పోకూడదూ? వానకి తడిస్తే కమ్మగా వుండిద్దీ?' అంది భార్య కోటమ్మ.

'ఇంతలోనే వాన వచ్చిద్దని ఎవురు అనుకున్నార్లేవే! పదును అయిందో లేదో అని చూసిరాటానికి పోయా!'

'పొద్దుట్నించీ మబ్బులుకమ్ముతూనే వుండె. వాన ఎంత సేపట్లోరావాలి? అయితే చేలు పదును అయినట్టేనా?'

'ఉద్దామద్దేగా అయిందే పదును. ఇంకో వాన పడితే యిత్తులు ఎదపెట్టుకోవచ్చు'.



'వాన పడిద్ది ఇయాలయ్యా!'

'ఇయ్యాల్టితో ముగశిరకార్తె పోయిద్ది. ముగశిర కార్తెల్లో చినుకుపడితే ముసలి ఎద్దు కూడా లేచి రంకేసిద్దంట! రేపు ఆర్ద్ర వచ్చిద్ది. ఆ కార్తె ఎట్ట వుండిద్దో! ఆ కార్తెలో కూడా ఇట్నే రెండు వానలు పడితే ఇంక ఢోకా వుండదు.!'

'జనం వూరుకోరు. ఈ అగులు బొగులు పదునుకే పైర్లు ఎదపెడతారు. ఎప్పుడెప్పుడా అని వున్నారు. ముందు యిత్తనం మొలిచిద్ది కదా!'

'ఏం మొలిచిద్దోనబ్బా! బాగా పదును అయితే కదా?'

'మనం ఏం పైర్లు యేద్దామయ్యా?'

'చూద్దాం. నలుగురూ ఏ పాటు పడతారో మనమూ అట్నే పడదాం. పొలంలో పైరు వెయ్యాలంటేనే భయంగా వుందే! నాలుగేళ్లనుంచీ పొలం మీద రూపాయి ఎరిగివున్నామా?'

'మనం ఎరగడం సంగతి తర్వాత... పొలానికి పెట్టీగా అప్పుల పాలయ్యింది. చూస్తా చూస్తా పొలాన్ని వదిలిపెట్టలేంగా?'

'ఐదెకరాలు మొక్కజొన్న, మూడెకరాలు పత్తీ, రెండు ఎకరాలు సీడ్ బెండ వేద్దామని వుంది నాకు. మొక్కజొన్నలో కంది కలిపిపెడదాం. ముందు వానలు పడనియ్యి!'

'సరే, కాళ్ళు కడుక్కునిరా, అన్నం పెడతా!' అని కోటమ్మ లేచి ఇంట్లోకి వెళ్లింది.

వెంకయ్య కాళ్లు కడుక్కుని లోపలికి వెళ్ళి పీట వాల్చుకుని కూర్చున్నాడు.

'ఇంకొక్క వానపడితే బాగుండు!' అనుకున్నాడు మనసులో. అదేమాట ఆరోజు ఏ వంద సార్లో అనుకున్నాడు.

వెంకయ్యకి పది ఎకరాలు పొలం వుంది.

వానలు సక్రమంగా వుండి, పంటలు సక్రమంగా పండితే వెంకయ్య మంచి రైతు కిందనే లెక్క!

వరుసగా మూడేళ్ళనుంచీ వ్యవసాయంలో చాలా దండుగపడ్డాడు.

ఈ మూడేళ్ళూ పదును అయ్యేటట్లు తొలకరి వానలే కురవలేదు. ముదురు పైర్లు పడలేదు.

మూడేళ్ళ క్రితం ఖరీఫ్ అదును దాటిపోయిన తరువాత వానలు పడటంతో రబీలో శనగ, పెసర, మినుము పంటలు వేసాడు.

విత్తనాలు ఎదపెట్టిన తరువాత 20రోజులకి ఒక వాన పడి ఆగిపోయింది.

పెసర, మినుము పంటలు మోకాటి ఎత్తున పెరిగి పూత, పిందె వరకూ వచ్చింది. మారు వాన లేకపోవటంతో అవి ఎండిపోవటం మొదలు పెట్టాయి.

అప్పటివరకూ ఎకరానికి విత్తనాలు, ఎరువులు, మందులు, కూలీనాలీ మూడువేలు అయింది.

చివరికి ఎకరం రెండువందల రూపాయలకి గొర్లు, మేకలవాళ్లకి అమ్ముకున్నాడు. వాళ్లు ఆ జీవాల మేత కోసం కొనుక్కున్నారు.

తరువాత ఏడూ ఖరీఫ్‌లో వానలులేవు. అయినా రబీలో బాగానే కురిసాయి.

తనకి పంటలు బాగానే పండాయి. పెసలు, మినుములు 35 క్వింటాళ్లు అయ్యాయి.

అంతకుముందు ఏడు మినుముల ధర క్వింటాల్ 26, 27 వందలు వుంది.

తన పంటని వ్యాపారులు 18 వందలకి అడిగారు.

రేటు పెరుగుతుందీ, గత ఏడాది వున్న ధర వస్తుందనే ఉద్దేశంతో తను ఇవ్వలేదు.

ధరపెరగడం కాదు, రోజురోజుకీ తరగడమైంది.

థాయ్‌లాండ్, బర్మాదేశాల నించి సరుకు ఇబ్బడిముబ్బడిగా దిగుమతి అయిందన్నారు.

ధర తగ్గి, చివరికి వెయ్యిరూపాయలు మీద నిలబడిపోయింది.

ఆ రేటుకి తను అమ్ముకోక తప్పలేదు.

27 వందలు ఎక్కడా, 10 వందలు ఎక్కడా? అదీ ఒక్క క్వింటాల్‌కి!

లక్ష రూపాయలు వస్తాయనుకున్నపంట మీద 35 వేలు వచ్చాయి. ధరలోనే తేడా! తనకి పొలం మీద ఖర్చే 55 వేలు అయింది. చివరికి అప్పు మిగిలింది.

నిరుడూ ఇంతే!

10 ఎకరాలు పెసలు, మినుములు, శనగలు పంట పెడితే ఎకరానికి 50 కేజీలు పండాయి. పురుగుపడీ, వానలేకా దిగుబడి రాలేదు. తనకే కాదు, వూరంతా ఇదేపంట! ఇదే దిగుబడి!

**గట్లు తెగిపోయాయేమో అని, చేలల్లో నీళ్ళు నిలిచాయేయో అనీ, కుంటలు నిండాయా లేదా చూద్దామనీ, పుట్ట కుక్కల కోసమనీ, సంతోషంతో కూడిన సరదాతో ఒక్కొక్కరూ ఒక్కో కారణంతో రైతులు పొలాల మీద పడ్డారు.**

ధర కూడా లేదు. 20 వేలు నష్టం!

వరుసగా మూడేళ్ళనించీ సమ్మెట దెబ్బల్లాగా దెబ్బమీద దెబ్బ తగిలింది.

వ్యవసాయం అంటేనే తనకి భయంతో వణికే పరిస్థితి కలుగుతోంది.

అదునులో ముదురుపైర్లు పడితే ఇంత దండగలు రావు. ముదురులో చాలా రకాల పైర్లు కూడా పెట్టుకోవచ్చు. ఎక్కువ రకాల పైర్లు రబీలో వేయడానికి వీలుకాదు.

ఖరీఫ్‌లో వానలు లేకనే ఈ దుస్థితి!

'ఈ ఏడాది ఎలా వుంటుందో? ఇంకో వాన పడితే బాగుండు, ముదురు పైర్లు వేసుకోవచ్చు' అనుకుంటూ పడుకున్నాడు వెంకయ్య.

దివ్యంగా వెన్నల కాస్తోంది.

అర్ధరాత్రి.

వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉరుములు, మెరుపులతో వాన మొదలైంది.

నెమ్మదిగా ప్రారంభమైన వాన ఊరువాడా మునిగిపోయేలా ముంచెత్తింది. కుంభవృష్టి!

తెల్లవారింది.

రైతుల ఆనందానికి పట్టపగ్గాల్లేవు!

గడిచిన ఏడాది వానలేక, పంటల్లేక, పశువులకి మేత సైతం దొరక్క నానా ఇబ్బందులు పడిన రైతుల ముఖాలు ఆనందంతో విప్పారాయి.

పెద్ద పండుగే రైతులకి!

గట్లు తెగిపోయాయేమో అని, చేలల్లో నీళ్ళు నిలిచాయేయో అనీ, కుంటలు నిండాయా లేదా చూద్దామనీ, పుట్ట కుక్కల కోసమనీ, సంతోషంతో కూడిన సరదాతో ఒక్కొక్కరూ ఒక్కో కారణంతో రైతులు పొలాల మీద పడ్డారు.

వెంకయ్య తెలతెలవారుతుండగా లేచి బురదలోనే వెళ్ళి తన నాలుగుచేలూ చూసి వచ్చాడు.

'మంచి వానపడిందే! చేలల్లో నీళ్ళు కూడా నిలిచినయ్. ఇంక ఏ పైరు అయినా పెట్టుకోవచ్చు. ఆరుద్ర కురిస్తే దరిద్రం వుండదంట!' అని సంతోషంగా ఉబ్బితబ్బిబ్బవుతూ కోటమ్మతో చెప్పాడు.

'ఆయిల్‌కి రేటు పెరిగిందంట. ట్రాక్టర్లోళ్లు బాడిగలు పెంచుతారు. ఆ బాడిగలు మనం తట్టుకోలేం. ఎద్దులు తెచ్చుకుందాం!'

'తెస్తా. బాడిగలు చేయిస్తే చాలా అవుతాయ్. ఇంక మనం తినేదేం వుండదు. ఎద్దుల్ని తెచ్చి ఈ నాలుగు నెల్లూ పన్లు చేసుకుని తరువాత అమ్ముకోవచ్చు అంతగా అయితే!'

'ఎద్దులకి డబ్బు ఎట్ట చేద్దాం?'

'చూద్దాం. ఎవరో ఒకరు అప్పు ఇయ్యక పోతారా? పదీ పన్నెండేలు లేందే నాసి ఎద్దులు కూడా రావు.'

'ఎంకయ్యన్నా.. పనికి రావూ ఇయ్యాల? మజ్జెన్నం లోడు చేయడానికి లారీ వచ్చిందంట!' అంటూ వచ్చాడు కూలీల ముఠామేస్త్రీ సుబ్బన్న.

'నేను రాన్రా! ఇయ్యాలే కాదు, ఇంక ఇయ్యేటికి రాను. వానలుపడే, నాకు ఎట్ట వల్లవుద్ది? పొలం పని వుండదూ! నాకే కూలోళ్లు అవసరం ఇంక!' ధీమాగా అన్నాడు.

వెంకయ్య గతంలో ఎప్పుడూ కూలికిపోయినా మనిషి కాదు. మూడేళ్ళుగా వ్యవసాయంలో దండగలు రావడంతో అప్పుల పాలయ్యా, చేతిలో డబ్బులేకా, కుటుంబ అవసరాలకైనా వస్తాయనే వుద్దేశంతో ముఠాలో చేరి సుబాబుల్, జామాయిల్ చెట్లు కొట్టే పనికి పోతున్నాడు.

'ఇయ్యాల్టికి రాన్నా! మనుషులు తగ్గారు.'

'అయినా రాన్రా! కుదరదు. అరక సామాను సరిచేసుకోవాలి. డబ్బుచూసి ఎద్దులు తెచ్చుకోవాలి. నేల ఆరితే పైర్లు వేసుకోవాలిగా!'

'ఇయ్యాల చాలా మంది ఎగేసారు!'

'సరే కానీ ఓరే... వడ్డీకి పదేలు డబ్బు చూడాల్రా ఎవురి దగ్గరైనా'

'ఎవరి దగ్గర వున్నాయ్యన్నా? ఎగసాయంలో నిరుడు అందరికీ దండగలేనాయే! డబ్బులు వున్న వాళ్ళు ఐదు, ఆరు రూపాయల వడ్డీలేనిదే బయట పెట్టడంలా!'

'అంతంత వడ్డీకి తెచ్చి పొలాలమీద మనం తీర్చే ఎవరామేనా? రెండు రూపాయల వడ్డీకి చూడ్రా!'

'నాకు తెల్సి ఎక్కడా దొరకవన్నా! నేను రెండు ఎకరాల పొలం మగతాకి తీసుకున్నా. మగతా కడదామని ఎవుర్ని అడిగినా చోటు పెట్టలా!' అని



## నా ఆలోచనలన్నీ డైరెక్షన్ పైనే

సోగకళ్ల నాట్య మహారాణి శోభన ఇప్పుడు డైరెక్షన్‌పై మోజుపెంచుకుంది. 'మంగళ నాయకి' తమిళ సినిమాతో అరంగేట్రం చేసిన శోభన డాన్స్ ఇతివృత్తంగా వుండే ఓ ఆంగ్ల సినిమాను రూపొందిస్తోంది. ఈ సినిమా షూటింగ్ బెంగుళూరులో 22 రోజుల పాటు జరిగింది. త్వరలో విడుదల కాబోయే ఈ సినిమా నా హృదయపుటంచులను మీటిందంటోంది శోభన. దక్షిణభారతదేశ డైరెక్టర్లను ఇష్టపడే ఈమె... త్వరలోనే మస్కట్‌లో డాన్స్ స్కూల్‌ను ప్రారంభిస్తానంటోంది.

చెప్పి మేస్త్రీ వెళ్ళిపోయాడు.

మూడు రోజులు వెంకయ్య ఊళ్ళో తెలిసిన వాళ్ళందర్నీ అప్పు అడిగాడు. ఎక్కడా దొరకలేదు.

పొలాలు తేమ ఆరాయి.

ఎద్దులు వున్న వాళ్ళు గొర్రు, గుంటక, కాడి, మేడి సరిచేయించుకుని, అదును పోతుందనే వుద్దేశంతో తొందర తొందరగా ఎదపెట్టుకుంటు న్నారు.

ఎద్దులు లేనివాళ్లు ట్రాక్టర్ల వాళ్ల చుట్టూ తిరిగి, వాటితో ఎదపెట్టించుకుంటున్నారు.

డబ్బు దొరక్కపోవడంతో వెంకయ్య ఎద్దుల మీద ఆశ వదులుకున్నాడు.

ఎరువుల కొట్టు దగ్గరకి వెళ్ళి 50 కేజీల మొక్క జొన్న విత్తనాలు అప్పు తెచ్చాడు.

కేజీ మొక్కజొన్న విత్తనాలు 50, రైతుల దగ్గర పంట కేజీ 5రూపాయలకి కూడా కొనరు. ప్రభుత్వ మద్దతు ధరే 450 రూపాయలు క్వింటాల్!

ట్రాక్టర్ రాజు వాళ్ళింటికి వెళ్ళి పదిరోజుల్లో డబ్బు ఇస్తానని చెప్పి, ఐదు ఎకరాలు మొక్కజొన్న ఎదపెట్టాడు. ఆ ట్రాక్టర్‌తోనే సేద్యం చేయించి మూడు ఎకరాలు పత్తీ, రెండు ఎకరాలు సీడ్ బెండ నాటారు.

ప్రతి రోజూ ఏదో ఒక జామున వాన పడుతూనే వుంది. భూమిలో పడిన విత్తనం అనుమానం లేకుండా మొలకవచ్చింది.

రైతులు ఉత్సాహంగా వున్నారు.

పడి మొక్కల పనిలేకుండా వెంకయ్య చేలు మొత్తం బాగా మొలిచాయి.

వాతావరణం అనుకూలంగావుంది.

వానలు బాగా వుండటంతో పైర్లు పచ్చపచ్చగా పెరుగుతూ నవనవలాడుతూ కళకళగా వున్నాయి.

కలుపులు కూడా బాగా పడ్డాయి. కూలీలకి మస్తుగా పని దొరుకుతోంది.

వెంకయ్య తన పొలం అంతా రెండు వరసలు కలుపు తీయించాడు.

ఒకరి దగ్గర నాలుగు రూపాయలకి వడ్డీకి అప్పు తీసుకువచ్చి పొలం అంతా సత్తవమందు ఎద పెట్టించాడు. పత్తికి పురుగు మందు వేస్తు న్నాడు.

రైతులు అందరూ పొలాలకి అవసరమైన ఖర్చు పెట్టారు.

ఆరుద్ర, పునర్వసు, పుష్యమి కార్తెల్లో రోజూ లేదా రోజు మార్చి రోజు పడిన వాన మఖ రావ డమే ఆలస్యం ముఖం చాటేసింది.

మొక్కజొన్న మనిషి చేయెత్తు పెరిగి కండెల మీదకి వచ్చి వానకోసం నోరు తెరిచింది.

అన్ని పంటల పరిస్థితి అంతే!

రైతుల్లో ఆందోళన.

వానకోసం సంబరాలు చేయడం ప్రారంభిం చారు.

పొంగళ్ళు పెట్టారు. ప్రభలుకట్టారు. కప్పలపెళ్ళి చేసారు. కొలుపులు చేసారు. బొడ్రాయికి నీళ్ల పోసారు. మాతంగిని తెచ్చి ఎగిరించారు.

వాన జాడేలేదు.

పంటల మీద వున్న భూములు పగుళ్లిచ్చాయి. పైర్లు తలలు వేలాడేసాయి. వాడిపోవడం మొదలె ట్టాయి.

'పైరునోటికాడికి వచ్చిందే! ఒక్క వాన చాలు, వేసిన పైర్లు పండుతాయి. రైతులు బాగు పడతారు! ఈ ఉత్తరం కార్తెలో అయినా ఒక్క వాన పడితే బాగుండు!' అన్నాడు వెంకయ్య భార్యతో.

రైతులు ఎంత ఆశగా వానకోసం ఎదురుచూస్తు న్నారో అంత నిరాశ ఎదురైంది.

ఉత్తర కార్తెలో కూడా వాన ఉత్తదే అయింది.

కూలీలకు పనిలేదు.

రైతులకీ పనిలేదు.

క్షణం తీరిక లేకుండా లగూల మీద ఉండాల్సిన కాలం! నడి ఎండ కాలమైంది.

ఎండిపోతున్న మొక్కజొన్న పశువులకి కోసి వేస్తున్నారు.

'చూస్తూ చూస్తూ 20 వేలు దండగ పడ్డాం కదే! పైరు వేసుకోకుండా చేలు వదిలిపెట్టుకున్నా పీడా పోయేది. వాన పడి డబ్బు ఖర్చు పెట్టిచ్చి నిలు వున్నా ముంచింది!' అన్నాడు వెంకయ్య బాధగా.

స్థాయికి మించిన అప్పులయ్యాయి. వడ్డీలు పెరుగుతున్నాయి. భవిష్యత్ అగమ్య గోచరంగా వుంది. చేసేది లేక కూలికి, సుబాబుల్ కట్టె కొట్టే పనికి గొడ్డలి తీసుకుని మేస్త్రీ సుబ్బన్న దగ్గరకి వెళ్ళాడు.

'ఇయ్యాల్టి నుంచీ నేను కూడా వస్తారా పనికి'

'లేదన్నా! ఇప్పటికే ముఠాలో ఎక్కువై పోయారు. కొత్తవాళ్లని రానియ్యడంలా!'

'ఎట్రా?'

'ఏం చేద్దాం? వస్తే మిగతా వాళ్ళు వూరుకోవ డంలా! మొన్న పెద్ద తగాదా కూడా అయింది. కొత్తవాళ్లు ఎవర్నీ రానిచ్చే ప్రశ్నే లేదు!' తేల్చి చెప్పాడు సుబ్బన్న

వాన! ఎంత పనిచేసింది! ఒక్క వాన వుంటే తనకి ఈ గతి పట్టేది కాదు గదా! అనుకుంటూ పంట్లేక, పనుల్లేక, ఏం చేయాలో దిక్కుతోచక నిరాశగా వెనుదిరిగి వచ్చాడు వెంకయ్య. ★